# సూర్య వ్యవస్థ

ఎ.ఇ. పోవెల్ గారి 'సోలార్ సిస్టమ్' పుస్తకము నుంచి సంగ్రహించబడినది.

సూర్య వ్యవస్థ గురించి మనం తెలుసుకోబోతున్నాము. మనము మొదట తెలుసుకోవలసింది ఏమిటంటే మనము పృథ్వి అనేటటువంటి సౌర కుటుంబానికి సంబంధించిన ఒక గ్రహం మీద ఉన్నాము. జీవధారలతో పరిణామ క్రమం జరుగుతూ ఉంది. ఎన్నో గ్లోబల్ పీరియడ్స్ నుండి చెందే ఈ పరిణామ క్రమం గురించి తెలుసుకోవడానికి, అదే విధంగా గ్లోబ్స్ యొక్క స్థితిగతులను తెలుసుకోవడానికి థియొసాఫికల్ సొసైటీలో అద్భుతమైన జ్ఞానం మనకు అందించబడింది. ఈ పుస్తకంలో సూర్య వ్యవస్థ లేదా సోలార్ సిస్టమ్‌లో పరిణామక్రమం చెందుతున్న ఎన్నో నాగరికతలు, గ్లోబ్స్ వివరించబడ్డాయి. ఇప్పుడు మనందరం ఎర్త్ స్కీమ్ ఆఫ్ ఎవల్యూషన్‌లో ఉన్నాం.

దీని గురించి చూద్దాం. భూమితో పాటు ఇతర గ్రహాలని గ్లోబ్స్ అంటారు. మొత్తం వరసక్రమంలో 7 గ్లోబ్స్ ఉన్నాయి. దానిలో మన భూ గ్రహం ఒకటి. ఆ వరసక్రమాన్నే చైన్ అంటారు.



The Seven Globes of the Earth Chain

అలాగే 7 తలాలు ఉన్నవి. అవి ఆది, అనుపాదక, ఆత్మ, బుద్ధి, మనోమయ, కామమయ, స్థూల (ఫిజికల్). ఈ వరసక్రమంలో 7 గ్లోబ్స్‌లో మూడు భౌతిక తలాలు ఉన్నవి. అవి గురు గ్రహం (మార్స్), భూమి (ఎర్త్) మరియు మెర్కురి. వీటిని పై బొమ్మలో C, D, E గా చూస్తాము. A, G అనునవి లోయర్ మెంటల్ గ్లోబ్స్. B, F అనునవి యాస్ట్రల్ గ్లోబ్స్. ఒక్కొక్క గ్లోబ్ యొక్క స్థితి ఒక్కో విధంగా ఉంటుంది. మన భూ గ్లోబ్‌లో భౌతికతకు సంబంధించిన భౌతిక జీవాల ప్రవాహం జరుగుతుంది.

ప్రతి గ్లోబ్‌కు దాని విశిష్టమైన వ్యక్తిత్వం దానికి ఉంది. అదేవిధంగా దాని యొక్క పరిణామక్రమ దిశ క్రింది బొమ్మలో చూపిన విధంగా ఆది వరకు జరుగుతుంది.




**Globes and their Counterparts (A)**

ప్రతి గ్లోబ్ తానున్న స్థితి నుండి అత్యున్నత స్థితి వైపు దాని పరిణామక్రమం సాగుతుంది. ఎలా అంటే లోయర్ మెంటల్ గ్లోబ్ తానున్న స్థితి నుండి హైయ్యర్ మెంటల్ గ్లోబ్, ఆ తరువాత బుద్ధి, ఆత్మ, అనుపాదక మరియు ఆది తో స్థితం అవుతుంది. అదేవిధంగా యాస్ట్రల్ గ్లోబ్ తానున్న స్థితి నుండి లోయర్ మనస్, ఆ తరువాత చివరికి ఆది తో స్థితమౌతుంది. ప్రతి గ్లోబ్ దాని జీవిత ప్రవాహంతో (Streams of life) పరిణామం చెందుతుంది.

The seven Globes of the Earth Chain బొమ్మలో చూపబడిన 7 గోళములు ఒకే సమయంలో ఉన్నప్పటికి అవి ఏక కాలంలో జీవానికి ఒకే విధంగా స్పందిస్తూ సహాయపడవు. ఈ చైన్‌లో ఒక్క గోబ్ మాత్రమే ఫంక్షనింగ్‌లో ఉంటుంది. మిగతావన్ని నిద్రాస్థితిలో ఉంటాయి కాని ఒకదానినొకటి ప్రేరేపించుకుంటాయి. క్రింద చూపబడిన The seven Rounds of the Earth Chain లో ఒక్క భూ గ్రహం యాక్టివ్‌గా ఉంది. మిగతా 6 నిద్రాస్థితిలో ఉన్నాయి. భూ గ్రహం యొక్క ఆఖరి పిరియడ్‌లో దాని యొక్క జీవిత ప్రవాహం తగ్గుతూ చివరికి కనిపించకుండా వెళ్తుంది. ఆ తరువాత దాని యొక్క నెక్ట్స్ పాసింగ్ లైఫ్ లోకి ప్రవేశిస్తుంది అంటే గ్లోబ్ A నిద్రాణమై గ్లోబ్ B మేల్కొంటుంది. దాని యొక్క ఆఖరి దశలో ఆ పిరియడ్స్ యొక్క లైఫ్ అంతమై C మేల్కొంటుంది. అలాగే D, E, F, G. ఈ విధంగా మొదటి రౌండ్ పూర్తి అవుతుంది. ఆ గ్రహం అంతమైన తరువాత మొత్తం నాశనం జరగదు some amount of life,a kind of nucleus always remains. అంటే మొదటి రౌండ్ పూర్తి అయిన తరువాత రెండవ రౌండ్ మొదలౌతుంది. తరువాత 3, 4, 5, 6, 7 తో పూర్తి అవుతుంది. ఈ 7 రౌండ్స్‌ని The seven chains of Earth Scheme (భూ ప్రణాళిక యొక్క 7 చక్రములు) అంటారు. ఈ 7 చక్రములు ఒకే రీతిలో భగవత్ చైతన్యంతో వాటి వాటి స్థాయిలో అన్ని కాలములలో తిరుగుతూ పరిణామక్రమంలో సాగిపోతుంటాయి. మన జీవాల ప్రవాహం ఆది నుండి మొదలై స్థూల జగత్తుకు వచ్చి ఈ స్థూల జగత్తు నుండి మన ఇంటికి లేదా ఆదికి ప్రయాణం సాగుతుంది. మన evolution ఆగదు. సాగిపోతూనే ఉంటుంది. మన పురాణాలలో ఈ గోళ చక్రమును ద్వీపములుగాను, భూమిని జంబూ ద్వీపముగ పేర్కొన్నారు.







**The Seven Chains of the Earth Scheme**

మొదటి చక్రము (Chain) క్రింది విధముగా రూపొందుతుంది.

2 ఆత్మ పదార్థ గోళములు (Atmik plane globes)

2 బుద్ధి పదార్థ గోళములు (Buddhik)

2 ఉన్నత మానసిక పదార్థ గోళములు (Higher mental)

1 నిమ్న మానసిక పదార్థ గోళము (Lower mental)

రెండవ చక్రము ఒక మెట్టు క్రిందకి దిగి ఈ క్రింద విధముగా ఏర్పడుతుంది.

2 బుద్ధి పదార్థ గోళములు

2 ఉన్నత మానసిక పదార్థ గోళములు.

2 నిమ్న మానసిక పదార్థ గోళములు.

1 కామమయ పదార్థ గోళము.

3, 4 చక్రములు యిదే విధముగా మెట్లు దిగినట్లుగా పై ఫిగర్‌లో చూపినట్లుగా ఉంటాయి. ప్రస్తుతానికి మనం 4వ చైన్‌లో భూమి మీద ఉన్నాం.

Ch. Ravi Kishore, M.Tech., Lecturer, S.N. Murthy Polytechnique College, Khammam